

సుద్దాల వాగుపై బ్రిడ్జిని ప్రారంభిస్తున్న మంత్రి హరీశ్‌రావు, ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకాని

# ఏండ్ల నాటి కల నెరవేరింది..

- రూ.15 కోట్లతో సుద్దాల వాగుపై బ్రిడ్జి నిర్మాణం పూర్తి
- ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కృషి అభినందనీయం
- రాష్ట్ర మంత్రి టీ. హరీశ్ రావు

చెన్నూర్ రూరల్, అక్టోబర్ 7: ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కృషితో చెన్నూర్ మండల ప్రజల ఎండ్ల నాటి కల నేరవేరిందని రాష్ట్ర ఆర్థిక, వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం చెన్నూర్ మండలంలోని సుద్దాల వాగుపై నూతన బ్రిడ్జిని పెద్దపల్లి ఎంపీ వెంకటేశ్ నేతకాని, ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌తో కలిసి మంత్రి హరీశ్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రం ఏర్పడ్డాక పెండింగ్‌లో ప్రాజెక్టులతో పాటు పలు మండలాల బ్రిడ్జి నిర్మాణ పనులను, కల్వర్టులను కేసీఆర్ ఆదేశాల మేరకు పూర్తయి అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎంత మంది సీఎంలు మారిన తెలంగాణలో నిరుపేదల బతుకులు మాత్రం మారలేదన్నారు. సుద్దాల వాగు బ్రిడ్జి నిర్మాణంపై ఎంతో మంది హామీలిచినా ఫలితం లేకపోయిందన్నారు. ఇప్పుడు ఎవరి హయాంలో బ్రిడ్జి వచ్చిందో ప్రజలు గమనించాలని సూచించారు. ప్రతిపక్ష నాయకులను నమ్మితే మళ్లీ మనం 60 ఏండ్లు వెనుకకు వెళ్తామని, పిల్లల భవిషత్ మళ్లీ ఆగం అవుతుందన్నారు. రైతులు వ్యవసాయం మానుకొని కూలీ పనులకు వెళ్లే పరిస్థితులు వస్తాయని తెలిపారు. ఎన్నికల సందర్భంలోనే ప్రతి పక్ష నాయకులకు ప్రజలు గుర్తు వస్తారని, వారు చేప్పే మాయ మాటలకు నమ్మి ప్రజలు, రైతులు మోసపోవద్దన్నారు. ఎమ్మెల్యేగా బాల్క సుమన్ మండలాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నారని, మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించుకొని చెన్నూర్ నియోజక వర్గాన్ని మరింతగా అభివృద్ధి చేయించాలని మంత్రి హరీశ్ రావు తెలిపారు.

**అభివృద్ధే ధ్యేయం : ప్రభుత్వ విప్ బాల్క సుమన్**

చెన్నూర్ నియోజక వర్గ అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తానని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ అన్నారు. చెన్నూర్ మండలంలో సుద్దాల వాగులో నిర్మించిన బ్రిడ్జిని మంత్రి హరీశ్‌రావుతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ.. 60 ఏండ్ల కాలం నుంచి వాగులో బ్రిడ్జి లేక పలు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని గుర్తు చేశారు. సుద్దాలలో పుణ్యక్షేత్రం అయిన శ్రీ సీతారామాలయం ఉందని, గతంలో గెలిచిన ఎమ్మెల్యేలంతా బిడ్జి నిర్మిస్తామని ప్రమాణాలు చేసినా వట్టి మాటలు మిగిలిపోయాయని ఎద్దేవా చేశారు. కనీసం తాత్కాలిక వంతెన కూడ ఏర్పాటు చేయలేదన్నారు. తాను ఎమ్మెల్యే గెలిచిన తర్వాత ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం కేసీఆర్ సహకారంతో వంతెన నిర్మాణానికి రూ. 15 కోట్ల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వెంటనే మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో బ్రిడ్జి పనులను ప్రారంభించారని చెప్పారని తెలిపారు. నూతన బ్రిడ్జితో సుద్దాల, కిష్టంపేట. కమ్మరిపల్లి, గంగారం, కాచన్‌పల్లి ప్రజల కష్టాలు తీరాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంత్రి బాపు, వైస్ ఎంపీపీ వెన్నపురెడ్డి బాపురెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లెల దామోదర్ రెడ్డి. పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, సర్పంచ్ పోలు అర్చన, రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు రత్న సమ్మిరెడ్డి, కిష్టం పేట సర్పంచ్ బుర్ర రాకేశ్ గౌడ్ తదితరులు న్నారు.



గతంలో తాత్కాలిక వంతెన కూడా లేని సుద్దాల వాగు

## 28 నెలల్లోనే అందుబాటులోకి..

- చెన్నూర్‌లో 50 పడకల దవాఖాన ప్రారంభంపై ప్రభుత్వ విప్‌నకు నియోజకవర్గ ప్రజల కృతజ్ఞతలు

కోటపల్లి, అక్టోబర్ 7 : చెన్నూర్ పట్టణంలో నూతనంగా నిర్మించిన 50 పడకల దవాఖాన భవనం అతి తక్కువ సమయంలోనే అందబాటులోకి వచ్చింది. కరోనా కష్టకాలంలోనూ చెన్నూర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ప్రత్యేక చొరవతో తెలంగాణ ప్రభుత్వం భవనం నిర్మాణానికి రూ.10 కోట్లు మంజూరు చేసింది. 2021 జూన్ 19న ప్రభుత్వ విప్ బాల్క సుమన్ నూతన భవనం పనులను ప్రారంభించారు. కేవలం 28 నెలల్లోనే అందుబాటులోకి రావడంతో మంత్రి హరీశ్ రావ్ చేతుల మీదుగా ప్రారంభించి శభాష్ అనిపించుకున్నారు. దీంతో ప్రభుత్వ విప్ బాల్క సుమన్‌కు చెన్నూర్‌తో పాటు కోటపల్లి, భీమారం, జైపూర్ మండలాల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.



2021లో దవాఖాన భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ బాల్క సుమన్, ఎంపీ వెంకటేశ్ నేతకాని (ఫైల్)

## ఉత్సాహంగా బర్డ్‌వాక్..

- 42 రకాల పక్షుల గుర్తింపు
- ఘనంగా వన్యప్రాణుల వారోత్సవాలు



బర్డ్‌వాక్‌లో కార్యక్రమంలో పాల్గొన్న ఎఫ్‌డీవో మాధవరావు, సిబ్బంది, విద్యార్థులు

జన్నారం, అక్టోబర్ 7 : వన్యప్రాణుల వారోత్సవాలను పురస్కరించుకొని డివిజన్ అధికారి సిరిపురం మాధవరావు ఆధ్వర్యంలో డివిజన్ సిబ్బంది, ఎఫ్‌సీఆర్ఐ ములుగు కళాశాలకు చెందిన విద్యార్థులకు కవ్వాల్ టైగర్ రిజర్వ్‌డ్ అడవుల్లోని గోండుగూడ అడవుల్లో, బైసన్ కుంట ప్రాంతంలో శనివారం బర్డ్‌వాక్ నిర్వహించారు. ఇందులో ముఖ్యమైన పక్షులు గ్రే హెడెడ్, ఫిష్ ఈగల్, కింగ్ ఫిషర్స్, పారాకిట్స్, బాతులు, బీ ఈటర్, హాక్ ఈగల్, హెరాన్స్‌తో పాటు మరో 42 రకాల పక్షులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. అక్టోబర్ 8న వన్యప్రాణుల వారోత్సవం సందర్భంగా డివిజన్ కార్యాలయం నుంచి బైక్ ర్యాలీ చేపడుతామని అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జన్నారం, తాళ్లపేట రేంజ్ ఆఫీసర్ హఫీసొద్దీన్, పూడిరి పోచమల్లు, భోజన్న, లాల్‌బాయి, అనిల్, డీఆర్వోలు, సెక్షన్, బీట్ అధికారులు పాల్గొన్నారు

## ఎన్నికల విధులు బాధ్యతగా నిర్వర్తించాలి

- కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టర్ బోర్కడే హేమంత్



మాట్లాడుతున్న కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ బోర్కడే హేమంత్

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, అక్టోబర్ 7 : ఎన్నికల విధులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ బోర్కడే హేమంత్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు దీపక్ తివారీ, దాసరి వేణు, ఏఎస్పీ అచ్చేశ్వర రావు, ఆర్డీవో సురేశ్‌తో కలిసి ఎన్నికల్లో భాగంగా చెక్ పోస్టు, ర్యాలీలు, బహిరంగ సభల వద్ద విధులు నిర్వహించే పోలీసు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, జిల్లా, మండల స్థాయి అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ షెడ్యూల్ విడుదల తర్వాత ఎన్నికల నియమావళి అమల్లోకి వస్తుందని, దీంతో జిల్లాలో పకడ్బందీ చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలను ప్రలోభపెట్టేందుకు నగదు మద్యం, కానుకల ప్రభావం లేకుండా అధికారులు చూడాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఏవైనా ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి సంబంధిత ప్రాంతాలకు త్వరగా చేరుకోవాలని, చెక్ పోస్టుల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది ప్రతి వాహనాన్నీ తనిఖీ చేయాలని ఆదేశించారు. ర్యాలీలు, బహిరంగ సభల వద్ద వీడియో, ఫొటో చిత్రీకరణ చేసి ఆ సమాచారాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారికి పంపించాలని, ఎన్నికల నియమావళిలో భాగంగా ఏవైనా స్వాధీనం చేసుకుంటే నిబంధనలు పాటించాలని, ఎవరి ప్రలోభాలకు లొంగకుండా విధులను సక్రమంగా నిర్వర్తించాలని ఆదేశించారు. 24 గంటలపాటు బదిలీల వారీగా విధులు నిర్వహించాలని, సీ-విజిల్ ద్వారా ఫిర్యాదు అందితే గంట లోపే చేరుకునేలా చర్యలు తీసుకోవాలని, నివేదికలను సంబంధిత రిటర్నింగ్ అధికారులకు అందించాలని సూచించారు. ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కేసులు నమోదు చేయాలని, విధులను నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో సెక్టర్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, చెక్ పోస్టుల సిబ్బంది, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

**బేటీ పడావో — బేటీ బచావో పై ప్రత్యేక దృష్టి**

ఆసిఫాబాద్ టౌన్, అక్టోబర్ 7 : జిల్లాలో 'బేటీ పడావో — బేటీ బచావో' కార్యక్రమంపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ బోర్కడే హేమంత్ అన్నారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్య, వైద్య, గిరిజనాభివృద్ధి, గ్రామీణ పేదరిక నిర్మూలన, పోలీసు శాఖ అధికారులతో శనివారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాలికలకు విద్య, వైద్యం అందించే అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాగే వారిని కాపాడుకోవాలన్నారు. పాఠశాలలు, వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థినులు, బాలికలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామపంచాయతీల్లోనూ కార్యక్రమంపై ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో షీ టీంల ద్వారా గ్రామాల్లో బాలికలు, ఆడపిల్లల చదువుపై భరోసా కల్పించాలని, మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలల నుంచి డ్రాపౌవుట్ పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలలకు వచ్చేలా సంబంధిత అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. బాలికలు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించేలా, ఆత్మ రక్షణ పై నైపుణ్య శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

## స్వరాష్ట్రంలోనే అభివృద్ధి

- బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, అక్టోబర్ 7: స్వరాష్ట్రంలోనే అభివృద్ధి వేగవంతంగా జరుగుతుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో రూ. 40 లక్షల నిధులతో సీసీ పనులకు శనివారం కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం బస్తీవాసులతో మాట్లాడారు. 60 ఏండ్లలో జరగని అభివృద్ధిని సీఎం కేసీఆర్ కేవలం పదేళ్లలోనే చేసి చూపించారని గుర్తు చేశారు. పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నారని, దీంతో పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత, వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కౌన్సిలర్ ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు నెల్లి రమేశ్, నెలకంటి శ్రీనాథ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**నేడు కాసిపేటలో ఎమ్మెల్యే పర్యటన**

కాసిపేట, అక్టోబర్ 7 : కాసిపేట మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల్లో ఆదివారం బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పర్యటించి పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొల్లు రమణారెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు తరలిరావాలని కోరారు.

## బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

- ఎమ్మెల్సీ దండె విఠల్



ఎమ్మెల్సీ విఠల్‌ను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జన్నారం, అక్టోబర్ 7 : బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయానికి ప్రతి కార్యకర్తా కృషి చేయాలని ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండె విఠల్ పిలుపునిచ్చారు. శని వారం జన్నారంలో సాయంత్రం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్సీని బీఆర్ఎస్ నాయకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, పొనకల్ సింగిల్ విండో చైర్మన్ శీలం రమేశ్, జిల్లా రైతు బంధు సమితి డైరెక్టర్ భరత్ కుమార్, వైస్ ఎంపీపీ సుతారి వినయ్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ ఆలీఖాన్, రాజన్న, లక్ష్మణ్, ముత్యం సాయి, ముత్యం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.